మేమున్నాం అంటూ...

విశాలాంధ్ర - రణస్థలం : మండలం నెలివాడ గ్రామానికి చెందిన ఐదు సంవత్సరాల బాలుడు ఎందువ అప్పలనాయుడు అబ్బాయి ఎందువ కీర్తివర్ధన్ బ్రెయిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం ఆ గ్రామ యువకులు మరియు సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న మోడల్ స్కూల్ కొండములగాం ఉపాధ్యాయ బృందం తక్షణమే స్పందించి విద్యార్థులకు పిలుపునివ్వడంతో తక్షణమే స్పందించిన విద్యార్థులు 30 వేల రూపాయలు పోగుచేసి ఆ బాలుని తల్లిదండ్రులకు ఆపరేషన్ నిమిత్తం విద్యార్థులు స్వయంగా అందజేయడం జరిగింది. ఇందుకు సహకరించిన ప్రతి విద్యార్థికి మరియు తల్లిదండ్రులకు పాఠశాల సిబ్బందికి ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

విదేశీ ఉద్యోగం పేరుతో మోసపోయిన యువకుడు

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్ అశోక్ చొరవ

క్షేమంగా స్వగ్రామానికి చేరుకున్న యువకుడు

విశాలాంధ్ర - కవిటి : ఇచ్ఛాపురం మండలం బెల్లుపడ గ్రామానికి చెందిన బచ్చు మణికంత అనే యువకుడు ఆన్లైన్లో విదేశీ ఉద్యోగం కోసం విదేశాలకు వెళ్లి మోసపోయాడు. నరకయాతన అనుభవించాడు. చివరికి తోటి స్నేహితుల సహాయంతో స్వగ్రామానికి సమాచారం అందజేసి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చొరవతో క్షేమంగా స్వగ్రామానికి చేరుకున్నాడు.ఈ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే బెందాళం అశోక్ క్యాంపు కార్యాలయం రామయ్యపుట్టుగలో ఆశి లీలారాణి,ఆశి చిరంజీవిరెడ్డి, ఆశి మోహనరెడ్డి ల సమక్షంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్ ను బచ్చు మణికంత కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా బాధితులు బచ్చు మణికంత మాట్లాడుతూ విదేశంలో ఉద్యోగం కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగా థాయిలాండ్ లో డేటా ఎంట్రీ ఉద్యోగం కోసం 2024 మే 25వ తేదీ విశాఖపట్నం విమానాశ్రయం నుండి బయలుదేరానని థాయిలాండ్ విమానాశ్రయానికి చేరుకోగానే కంపెనీ పంపిన కారులో కూర్చోగానే సంబంధిత డ్రైవర్ గమ్యానికి చేరుకోవడానికి 6 గంటలు సమయం పడుతుందని తెలిపాడు.ప్రయాణ అలసటతో నిద్ర పోయానని థాయిలాండ్ నుండి బర్మాకు తనకు తీసుకువెళ్లారని అక్కడినుండి వేరే కారులో తనకు తీసుకువెళ్లారని మార్గమధ్యలో నదిని దాటించి వేరే కారులో కంపెనీ వద్దకు తీసుకువెళ్లారని తెలిపారు. కంపెనీ వద్దకు వెళ్లేసరికి సుమారుగా 25 మంది భద్రతా సిబ్బంది తనకు తనిఖీలు చేపట్టి అగ్రిమెంట్ పేపర్ పై సంతకం చేయించుకుని, మొబైల్ తీసుకున్నారని, ఆన్లైన్ వివరాలలో ఏడాదికి అగ్రిమెంట్ ఉండగా అగ్రిమెంట్ పేపర్ పై ఏడాదినర ఉందని తాను సంతకం కు నిరాకరించడంతో భయపెట్టారని చేసేదిలేక అగ్రిమెంట్ పేపర్ పై సంతకం చేసానని వివరించాడు. మరుసటి రోజు తనకు విధుల నిమిత్తం చార్ట్ పేపర్ అందజేశారని అందులో నాలుగు రోజులు పని వివరాలు ఇచ్చారని అందులో టిక్ టాక్ యాప్ ద్వారా నంబర్లు సేకరించి ఇరాన్, టర్కీ,పాకిస్తాన్,ఇండియా తదితర దేశాల ఉండే ప్రజల వాట్సాప్ నంబర్లు సేకరించి ఇచ్చి సైబర్ నేరాలు చేయించేవారనీ తెలిపారు. వారు చెప్పేది చేయకపోతే అందరితో పాటు తనకు చిత్రహింసలకు గురి చేసేవారని వివరించాడు. సహోద్యోగులు సహాయంతో కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలకు సమాచారాన్ని అందజేశానని తెలియజేశారు. గ్రామ పెద్దలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అశోక్ ద్వారా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ను కలసి సమాచారాన్ని తెలియజేశారని వారి చొరవతో డిల్లీలో గల అంబాసి ని సంప్రదించి డిసెంబర్ 13వ తేదీన తాను స్వగ్రామానికి వచ్చేలా చర్యలు చేపట్టారని మణికంత వివరించాడు. తనకు అన్ని విధాల సహకరించిన ఎమ్మెల్యే అశోక్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కు జీవితాంతం రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపాడు. ఈ ఘటనపై ప్రభుత్వ విప్ అశోక్ మాట్లాడుతూ బాధితులు మణికంత కు థాయిలాండ్ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి పేరు నమోదు చేసుకున్న అనంతరం బర్మా బోర్డర్ కు తీసుకువెళ్లారని తెలిపారు. బర్మా బోర్డర్లో మణికంతను గుర్తించడానికి చాలా కాలం పట్టిందని తెలిపారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చొరవతో అంబాసిలతో మాట్లాడి మణికంతను స్వదేశానికి తీసుకువచ్చామని తెలిపారు. ఎక్కువగా వలసలు ఉండే ఇచ్ఛాపురం నియోజకవర్గం లో చాలామంది విదేశీ ఉద్యోగాపేరుతో మోసపోతున్నారని అన్నారు. నిరుద్యోగ యువతకు విదేశాలకు వెళ్లాలని అత్యుత్సాహం, అవగాహన లేమి,సరైన సమాచారం తెలియక ఏజెంట్లు మోసాలకు గురవుతున్నారని విదేశంలో ఉద్యోగంలో మోసపోయి ఎదిరించి ప్రశ్నిస్తే చిత్రహింసలకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ మధ్యకాలంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సహాయంతో దుబాయ్ నుండి 12 మంది నీ విదేశీ ఉద్యోగాలు పేరిట మోసపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడం జరిగిందని తెలపారు.ఈ మోసాలకు అడ్డుకట్ట వేయాలంటే వెరిఫికేషన్ ప్రాసెస్ ను ఆర్డీవో,సిఐ స్థాయి అధికారులతో వెరిఫికేషన్ ప్రాసెస్ స్థానికంగా చేపట్టి కంపెనీలు నిర్ధారణ అయిన అనంతరం విదేశీ ఉద్యోగాలకు పంపించేందుకు చర్యలు చేపట్టే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. కొన్ని దేశాలకు వీసా అవసరం లేదని అటువంటి దేశాలలో ఉద్యోగాలకు వెళ్లినవారి సమాచారం ఇరుదేశాలకు గుర్తించడం కష్టమవుతుందని అన్నారు. ఇలాంటి సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో సిఐకు లెటర్ సమర్పించి విదేశీ ఉద్యోగాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు.బ్రతుకుతెరువు కోసం విదేశాలకు వెళ్లిన వారు స్థానికంగా ఉన్నప్పుడే నిజ నిర్ధారణ జరిగిన అనంతరం విదేశీ ఉద్యోగాలకు వెళ్లాలని సూచించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రభుత్వ విప్ అశోక్కు రుణపడి ఉంటామని బెల్లుపడ గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు ఆశి లీలారాణి, ఆశి చిరంజీవిరెడ్డి,ఆశి మోహనరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశీ ఉద్యోగం పేరుతో మోసపోయిన మణికంతకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి స్వదేశానికి తీసుకువచ్చిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రభుత్వ విప్ అశోక్కు ఈ సందర్భంగా గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

ప్రతిభావనికి నగదు బహుమతి

విశాలాంధ్ర - పలాస : పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ బైపీసీ విద్యార్థిని నెయ్యిల మౌనిక శ్రీకాకుళంలో బుధవారం జరిగిన బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంలో రూ.2500 నగదు బహు మతి, జ్ఞాపికను అందుకుంది. ఈ విద్యార్థిని ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 426 మార్కులు సాధించి నందున ఈ బహుమతిని సొంతం చేసుకుందని కళాశాల ప్రిన్సిపాల్ కుప్పిలి నరసింహ మూర్తి చెప్పారు. మౌనికను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

ఆధార్ స్పెషల్ డ్రైవ్‌కు మంచి స్పందన

ఈవో వీరభద్రస్వామి

విశాలాంధ్ర - కవిటి : కవిటి సచివాలయం-1లో బుధ వారం నిర్వహించిన ఆధార్ స్పెషల్ డ్రైవ్ కు మంచి స్పందన లభించిందని ఈవో వీరభద్రస్వామి తెలిపారు.అలాగే గురువారం(నేడు) కూడా సచివాలయం-1 లో ఆధార్ అప్డేట్, చైల్డ్ ఆధార్, న్యూ ఆధార్ చేయబడుతుందని కావున పంచాయతీ పరిధిలో ప్రజలు ఈ అవకాశంను వినియోగించుకోవలసిందిగా కోరారు.బుధవారం నాడు 51 ఆధార్ సవరణ అప్లికేషన్లు అందాయని తెలిపారు.

సారవకోట కేజీబీవీకి రూ.10 వేలు వస్తు సామగ్రి వితరణ

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రంలో సారవకోట కేజీబీవీ పాఠశాలకు టీడీపీ పాఠశాల ఉపాధ్యాయులు రావాడ యోగేశ్వరరావు పదివేల రూపాయలు విలువచేసే వస్తు సామగ్రిని అంద జేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు ఆనందదాయ కమని మండల విద్యాశాఖ అధికారి మద్దు వెంకటరమణ అన్నారు. ఉపాధ్యాయుడిగా విద్యార్థినీ విద్యార్థుల బాధ్యతలను గుర్తించి ఇటువంటి సేవా దృక్పథ కార్యక్రమాలు చేపట్టడం గొప్పవిషయం అన్నారు. ఆయనతో పాటు కేజీబీవీ ప్రత్యేక అధికారిని అరుణ నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - కవిటి : అన్ని గ్రామాల్లో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం మండలంలోని కపాసుకుద్ది గ్రామంలో సిసి డ్రైనేజీ నిర్మాణానికి ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు వెచ్చించి రూ.2.50 లక్షలు, గ్రామపంచాయతీ నిధులు రూ.5 లక్షలు సుమారు రూ.7.50 లక్షల అంచనా విలువతో నిర్మాణం సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాలు అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దమయంతి భీమ్సేన్, ఉపాధ్యక్షులు పీ చంద్రశేఖర్, మాజీ పీఎసీఎస్ అధ్యక్షులు పీ శ్రీరాములు, ఎంపీటీసీ సభ్యులు తడక పార్వతి సత్యం, గ్రామస్తులు తోట ధర్మరాజు, ఎర్ర కూర్మారావు, దళ కుర్మారావు, పాతిన వెంకట్రావు, శ్రీరామలింగేశ్వర యువజన సంఘం సభ్యులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

ఐఎల్‌ఎంకు 51 మంది శ్రీ కాకినాడ ఆదిత్య డిగ్రీ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : స్థానిక ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో గల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో బెంగళూరుకు చెందిన ప్రముఖ సంస్థ ఐఎల్.ఎం (ఇన్స్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజ్ మేనేజ్మెంట్) క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహించింది. క్యాంపస్ ఇంటర్వ్యూలలో కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ (కో-ఎడ్) విద్యార్థులు 51 మంది ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ యన్.వి వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కళాశాల లో విద్యార్థులకు డిగ్రీతో పాటు ఉద్యోగలక్ష్యంతో శిక్షణ ఇస్తున్నామనీ, ప్రస్తుతం ఆరవ సెమిస్టరు లో ఉండగానే ఐ.ఎల్.ఎం కంపనీలో ఉద్యోగం సాధించడం అభినందనీయమనీ తెలిపారు. వీరికి సంవత్సరానికి 2.5 లక్షల వార్షిక వేతనం లభిస్తుందనీ, ఆదిత్య డిగ్రీ కళాశాల క్యాంపస్ ఇంటర్వ్యూలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థులకు ఉద్యోగం సాధించే విధంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అనంతరం కళాశాల సెక్రెటరీ డా. సుగుణా రెడ్డి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు డిగ్రీ మొదట సంవత్సరం నుండే క్యాంపస్ ఇంటర్వ్యూ లకు తగిన శిక్షణ అందిస్తూన్నామనీ, తద్వారా వారు వివిధ కంపనీల క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఎంపిక కాగలుగుతున్నారనీ తెలిపారు. ఇందులో భాగంగా అకాడమిక్ డైరెక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ ఎన్. శేషారెడ్డి, కళాశాల డైరెక్టర్ బి.యస్ చక్రవర్తి, వైస్ ప్రిన్సిపాల్ జి.జి.వి సుబ్రహ్మణ్యం, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఆర్.రాజు, ఆధ్యాపక బృందం ఎంపికయిన విద్యార్థులను అభినందించారు.

ది గ్రేట్ మోసగాడు చంద్రబాబు

వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర - పలాస : ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి, ఎన్నికల హామీలతో మాయా మర్మం చేసిన, ది గ్రేట్ మోసగాడు నారా చంద్రబాబు నాయుడు ఎట్టకేలకు తన ముసుగు మొత్తం తీసేశారని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ తీవ్రంగా విమర్శించారు. బుధవారం పలాసలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ తో కలిసి ఆయన మాట్లాడుతూ ఏ హామీలైతే ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చారో, ఇవాళ ఆ హామీలను నెరవేర్చలేమని, పథకాలు ఇవ్వలేమని నిస్సిగ్గుగా ప్రకటించి ప్రజలను చంద్రబాబు దగా చేశాడని ధ్వజమెత్తారు. సాక్షాత్తూ సచివాలయంలోనే ఈప్రకటన చేయడం, ఎలాంటి సంకోచం, భయం, వణుకు లేకుండా చంద్రబాబునాయుడి మార్కు దగా మరోసారి రుజువు చేయడానికి ప్రజలంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే చంద్రముఖిని మళ్లీ లేవినట్టేనని, పులినోట్లో తల పెట్టడమేనని తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో చేసిన హెచ్చరికలు మరోసారి నిజం అయ్యాయన్నారు. మాట ఇచ్చి తప్పిన చంద్రబాబును, మాట మీద నిలబడ్డ జగన్మోహన్ రెడ్డిని ఇవాళ ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటున్నారనీ, జగన్ విశ్వసనీయతను, ఆయన చిత్తశుద్ధిని, సంకల్పం ఎంత గొప్పవో మరోసారి ఈ సందర్భంగా అందరూ నెమరు వేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పాటై దాదాపు 9 నెలలు కావొస్తోందనీ, ఈ కాలంలో సుమారు రూ.1.19 లక్షల కోట్లు అప్పులు తీసుకొచ్చారని,మరి అప్పులతో ఎక్కడ సంపద సృష్టించారు? ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు? మీకు ఆర్థికంగా ఎక్కడ కలిసి వస్తుందో అవి మాత్రమే చేస్తున్నారన్నది నిజం కాదా? అంటూ ప్రశ్నించారు.

జిరాయితీ రైతు భూములలో అక్రమ బీటీ రహదారి నిర్మాణం

అడ్డుకున్న రైతులపై దౌర్జన్యం..న్యాయం చేయాలనీ రైతులు మొర

విశాలాంధ్ర - మందస : మండలం బేతాళపురం రహదారి నుండి సముద్రం తీరానికి సుమారు రెండు కిలోమీటర్లు బీటీ రోడ్డు నిర్మాణ పనులు జీడి కొబ్బరి రైతుల జిరాయితీ భూముల మధ్య నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అధికారులు, గుత్తేదారులు నిర్మాణ పనులు చేపడుతున్నారని భేతాళపురం గ్రామానికి చెందిన గుంటు మాధవరావు బైపల్లి పాపమ్మ, గుంటు అంకమ్మతో పాటు మరో ముగ్గురు రైతులు ఆరోపించారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ సర్వే నెంబర్ 57/2 లో 59/6 లో సుమారు 6 ఎకరాలలో బిటి రోడ్డు నిర్మాణం పనులు రైతుల అనుమతులు లేకుండా రాత్రి పగలు పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారుడు (వైష్టవి) రైతులు అనుమతులు లేకుండా బిటి రోడ్డు పనులు చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ కు, పలాస ఆర్ డి ఓ వెంకటేష్ కు తహసీల్దార్ ఎస్ హైమవతి కు ఎస్ఐకు ఫిర్యాదు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. సర్వే నెంబర్ 57/2 లో 59/6 రైతుల జిరాయితీ భూములేనని రెవిన్యూ అధికారులు సర్వేయర్ లు గుర్తించినట్లు క్షేత్రస్థాయి లో పరిశీలించి ప్రభుత్వం రెవిన్యూ రికార్డ్ లు పరిశీలించి రైతుల మెట్టు జిరాయితీ భూమేలేనని రికార్డ్ లో నకలు జారీ చేసారని తెలిపారు. రైతుల అనుమతులు లేకుండా నష్ట పరిహారం చెల్లించకుండా ప్రజాప్రతినిధులు అండదండలతో దౌర్జన్యంగా బిటి రోడ్డు నిర్మించారని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని రైతులు తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష రైతులకు న్యాయం చేయాలనీ కోరారు. న్యాయం జరగకపోతే కోర్టు ను ఆశ్రయిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు న్యాయం చేయాలనీ రైతులు కోరుతున్నారు.

జగన్ చేతకానితనం వల్లె రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : జగన్ రెడ్డి చేతకాని అసమర్థ పాలనతో రాష్ట్రంలో అప్పులు పెరిగిపోయాయని 10 లక్షల కోట్ల అప్పుల భారంలోకి ఆంధ్రప్రదేశ్ ను నెట్టేసారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం అనే విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయి ప్రస్తుతం ఏడాదికి 71 వేలకోట్లు అసలు వడ్డీ చెల్లించాల్సిన అవసరం ఏర్పడిందని దీనికి గత ప్రభుత్వ వైఫల్యమే కారణమని అన్నారు. జగన్ పాలనలో గత 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం కొనుగోలు, మరియు ఫీజ్ రీయింబర్స్మెంట్ లాంటి బకాయిలను 22వేల కోట్లు తెలుగుదేశం ప్రభుత్వం చెల్లించిందని,జగన్ రెడ్డి పర్యవేక్షణ లేని పాలనతో విద్య, వైద్య, గృహ నిర్మాణం, వ్యవసాయం, ఇరిగేషన్, ఉపాధి హామీతో పాటు పిల్లలకు సరఫరా చేసే చిక్కీలు, గుడ్లు సరఫరాలో కూడా పెట్టిన బకాయిలు మొత్తం 1.40 లక్షల కొట్లుగా ఉందని గుర్తు చేశారు. ఇంత భారీ మొత్తంలో అప్పులు గతంలో ఏ ప్రభుత్వాలు పెట్టలేదని తెచ్చిన అప్పులతో అభివృద్ధి కాకుండా విలాసవంతమైన జల్సాలకు జగన్ రెడ్డి ఖర్చు చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ప్రజలకు దగా చేశారని పేర్కొన్నారు. జగన్ విలాసాలకు, జల్సాలకు 19,871.35 కోట్లు ఖర్చు చేసారని అయిదేళ్ళ అధికారం అడ్డుపెట్టుకొని ధన దాహాన్ని కొనసాగించారని ఆరోపించారు. గనులు, భూ కేటాయింపులు, సోలార్ వంటి కేటాయింపుల్లో 8 లక్షల కోట్లు ప్రజాధనాన్ని కొల్లగొట్టారని, రాష్ట్రంలో జగన్ చేతకాని పరిపాలనతో నేడు రాష్ట్రంలో అభివృద్ధికి గత అప్పులు గుదిబండలా మారాయన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న పరిపాలన ప్రజామోదం పొందిందని అన్నారు.

నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో మందస మండలం బుడారిసింగి ప్రాంతంలో ఎక్సైజ్ సీఐ కొయిలాడ బేబీ నేతృత్వంలో ఎన్ఫోర్స్మెంట్ శ్రీకాకుళం టీం జరిపిన దాడుల్లో 1900 లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేశారు. నాటుసారా తయారీలో బెల్లపు ఊటలు ప్రధానంగా ఉపయోగిస్తున్నారు. అలాగే 95 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు.

ప్రజల్ని మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - జలుమూరు : ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అనే పథకాలతో ప్రజల్ని మోసగించి అధికారం వచ్చాక కూటమీ ప్రభుత్వం ప్రజల్ని ఘో రంగా మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ నరసన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మామిడి సత్యనారాయణ అన్నారు. 50 లక్షల మంది అన్నదాతలను వంచించారని, 80 లక్షల మంది విద్యార్థులకు ద్రోహం చేశారని మామిడి అన్నారు. బుధవారం ఎమ్మెస్ అండ్ పాఠశాల ఆవరణలో జరిగిన పాత్రికేయ సమావేశంలో వివరించారు. కోటిన్నర అన్ని రంగాల్లో ప్రజలకు మోసం చేశారని సత్యనారాయణ వ్యక్తిపరిచారు. ఈ ప్రభుత్వం ప్రజలకు ఏం చేస్తుందో ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందో లేదోనని ప్రజలు ఆలోచించవలసిన రోజు ఆసన్నమైందని ఆయన అన్నారు.

వైఎస్సార్సీపీ బలోపేతానికి కృషి : ఏవీ సురేష్

విశాలాంధ్ర - హిరమండలం : వైఎస్సార్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్సీపీ నూతన ప్రధాన కార్యదర్శి గా నియమితులైన అందవరం వెంకట్ సురేష్ తెలియజేశారు. పాతపట్నంలోని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నివాసంలో రెడ్డి శాంతిని మర్యాద పూర్వకం గా కలిసి ఆమెకు పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పట్ల విధేయతతో ఉండి పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణుల కు, మాజీ మంత్రులకు, మాజీ ఎమ్మెల్యేలకు ఏవి సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ మీసాల రామకృష్ణ, వైస్ ఎంపీపీ ప్రతినిధి వంగ పల్ల చిన్నారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

మంత్రినీ కలిసిన బీజేపీ నూతన అధ్యక్షులు

ప్రజా సంక్షేమం కోసం కలిసి పనిచేద్దాం

విశాలాంధ్ర - టెక్కలి : ఇటీవలే శ్రీకాకుళం జిల్లా బిజెపి అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తేజేశ్వరరావు, టెక్కలి మండల అధ్యక్షులుగా జర్జాన రాంజీ, టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రావిబాబ్జీ బుధవారం కోటబొమ్మాళిలో వెలిసినటువంటి శ్రీశ్రీశ్రీ కొత్తమ్మతల్లి అమ్మవారిని నియోజకవర్గ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం టిడిపి కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని నియోజకవర్గ నాయకులతో పాటు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదవులు స్వీకరించిన వారికి అభినందనలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం మనందరం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. నేను నువ్వు అనే బేధాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని అగ్రస్థానానికి తీసుకువెళ్లాలని కూటమి నాయకులతో అన్నారు. ప్రజలకి ఎలాంటి కష్టాలు తలెత్తకుండా పనిచేస్తూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కో కన్వీనర్ నడుపూరు లక్ష్మీనారాయణ, నందిగాం మండల అధ్యక్షులు ఎదురు కామరాజు, భాగ్యలక్ష్మి, మట్ట తిరుమల రావు, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు జాన్ని పరమేశ్వర్, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు బూరె నరేంద్ర, జనరల్ సెక్రెటరీ శాసనపూరి శ్రీను, పెన్నింటి ఉమా బాబు, తాతారావు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమ పూజలు చేసిన మహిళలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలము బోరుభద్ర గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పాలపోలమ్మ తల్లి 5వ పునః ప్రతిష్ట వార్షికోత్సవాలు సందర్భంగా, బుధవారం మహి ళలు సామూహిక కుంకుమ పూజలు చేసారు. గ్రామ పురో హితులు, వేదపండితులు ముందుగా విఘ్నేశ్వర పూజ చేయించారు. అనంతరం గాయిత్రి మంత్రం చదువుతూ, పూజలు చేయించారు. మహిళలు అమ్మ వారికి అభిషేకాలు చేసి, నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గురువారం జెఆర్‌పురం బంద్‌కు పిలుపు

విశాలాంధ్ర - రణస్థలం : మండల కేంద్రమైన జెఆర్ పురం లో ఫ్లైఓవర్ ఏర్పాటు నిమిత్తం మార్కింగ్స్ వేస్తున్నారు. కనీసం రెవిన్యూ, హైవే అథారిటీ అధికారులు హైవే పక్కన ఉంటున్న వ్యాపారాలు, ప్రజలకు ఏమీ సమాచారం ఇవ్వకుండా వారి పనులు వారు చేసుకుంటున్నారు. దీంతో చాలా మంది ఆందోళన చెందుతున్నారు.. అధికారులు తీరును నిరసిస్తూ బుధవారం ఫ్లైఓవర్ వ్యతిరేక కమిటీ సమావేశం నిర్వహించారు. ఎటువంటి సమాచారం లేకుండా పనులు ప్రారంభించడాన్ని నిరసిస్తూ గురువారం బందు కు పిలుపునిచ్చారు. హైవే, రెవిన్యూ యంత్రాంగం వచ్చి సమాధానం చెప్పాలని అందరూ కోరారు. ఈ బందుకు పార్టీలకు అతీతంగా రాజకీయ పార్టీలు, నాయకులు, వ్యాపారాలు, పాఠశాల, కాలేజెస్, ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలు సహకరించాలని కోరడం జరిగింది. ఇంకో ముఖ్య విషయం. ఇదేదో ఫ్లైఓవర్ ఆపేయడానికి ఇప్పుడు ఎందుకు అని కొంతమంది అనుకోవచ్చు. ముందుగా ఫ్లైఓవర్ ఎలా ఏర్పాటు చేస్తారన్నది అధికారులు చెప్పాలన్నదే అందరి భావన ర్యాలీలో పాల్గొన్నా వ్య పరిస్తులు తెలిపారు.

లింగ నిర్ధారిత వీర్యము కృత్రిమ గర్భధారణతో ఆడదూడలు జన్మిస్తాయి

పశుసంవర్ధక శాఖ ఇంచార్జ్ జాయింట్ డైరెక్టర్ రాజగోపాల్

విశాలాంధ్ర - మెలియాపుట్టి : లింగ నిర్ధారిత వీర్యము అందుబాటులో ఉందని, దీనిని సెక్స్ సార్టెడ్ సెమెన్ అని అంటారని ఈ వీర్య నాళికలతో పశువులలో కృత్రిమ గర్భధారణ చేపించి నట్లయితే 95 శాతం ఆడదూడలే జన్మిస్తాయని జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కె.రాజగోపాల్ తెలిపారు. జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో బుధవారం నాడు మెలియాపుట్టి మండలం పెదపద్మాపురం గ్రామంలో నిర్వహించిన ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనే గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా బహువార్షిక పశుగ్రాస పెంపకం ఉందని తెలియజేస్తూనే నీటి సౌకర్యం ఉన్నటువంటి పాడి రైతులు బహువార్షిక పశుగ్రాసాన్ని కనిష్టంగా 10 సెంట్లు నుంచి గరిష్టంగా 50 సెంట్లు వరకు పెంచుకో వచ్చన్నారు. 50 సెంట్లు పశుగ్రాసాన్ని సాగు చేసినటువంటి పాడి రైతులకు ఒక సంవత్సర కాలానికి సుమారుగా 33 వేల రూపాయల లబ్ధి చేకూరుతుందన్నారు. ఇది అంశాలను రైతులకు తెలియపరిచారు. పశువుల ఉచిత గర్భకోసవ్యాధుల శిబిరంలో 61 పశువులకు గర్భకోస సంబంధ వ్యాధులకు చికిత్స చేయడం జరిగిందని స్థానిక ఇన్చార్జ్ పశు వైద్యాధికారి పారిసిల్లి అనిల్ కుమార్ తెలియజేస్తూనే పశు యజమానులకు మినరల్ మిక్సర్ మరియు లివర్ టానిక్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో జాయింట్ డైరెక్టర్ రాజగోపాల్ తోపాటు ఉపసంచాలకులు వి. జయరాజ్, సహాయ సంచాలకులు మంచు కరుణాకర్, సర్పంచ్ ప్రతినిధి శ్రీధర్, పశు వైద్యాధికారులు అనిల్ కుమార్, రాధాకుమారి, సిబ్బంది గణపతి రావు, సింహాచలం, వీరమ్మ, గణపతరావు, సంపతిరావు, పశుపోషకులు వసంతరావు, గ్రామస్తులు, రైతులు తదితరులున్నారు.

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com,
కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నాసాలై, సైదాపేట్, చెన్నై-600 015,తమిళనాడు, ఇండియా
ప్రాంతీయ కార్యాలయం: డోర్ నం.54-20-10/12, ప్లాట్ నం.43, 2వ అంతస్తు, గురునానక్ కాలనీ, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా-520008

డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు ఈ కింద వివరించినట్లుగా మీ యొక్క స్థిర ఆస్తి(లు)ని తనఖా పెట్టుట ద్వారా ఆస్తి సౌకర్యం(లు)పై హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ నుండి హోమ్‌లోన్/లోన్ వినియోగించుకున్నారు. ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనారు. మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయి పడిన మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద వివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాలకు పంపిన డిమాండ్ నోటీసు అందజేయబడక తిరిగి వచ్చినది. అందుచేత ప్రత్యామ్నాయ సర్వీసుగా ఈ నోటీసులోని అంశాలను సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 నిబంధన 3(1)తో చదివే చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇన్నట ప్రచురించబడుచున్నవి. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, మొత్తం బకాయిలు, సెక్షన్ 13 (2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేసిన మొత్తం మొదలైన వాటి వివరాలు ఈ కింద ఇవ్వబడ్డాయి :

క్ర.సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ రుణఖాతా నం.	ఎన్‌పీఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం
1	1. శ్రీమతి బంగారమ్మ పొట్ట...రుణగ్రహీత, 2. శ్రీ అప్పలరాజు పొట్ట ...సహ రుణగ్రహీత.3. శ్రీ భాస్కరరావు పొట్ట...2వ సహ రుణగ్రహీత. అందరూ నివసించునది: ఆర్/ఓ. 2-60, మధ్య వీధి, బుడుమూరు, లావేరు, బుడుమూరు, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532403. రుణఖాతా సంఖ్య: AP-VKP-VJNR-A000000029 & AP/VKP/VSKP/A000000377.	05.12.2024	09.01.2025 & తేదీ :06.01.2025 నాటికి వడ్డీతో పాటు రూ.12,75,876 (పన్నెండు లక్షల డెబ్బైఐదు వేల ఎనిమిది వందల డెబ్బైఆరు వేల రూపాయలు మాత్రమే)
	అనుసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: శ్రీకాకుళం జిల్లా, రణస్థలం ఎస్ఆర్ఓ, లావేరు మండలం,బుడుమూరు పంచాయతీ, బుడుమూరు రెవిన్యూ గ్రామం, సర్వే నం. 118-1బి ఆధారంగా అసెస్మెంట్ నం.110తో తూర్పు నుండి పడమర 10 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 91.5 అడుగులు అంటే 101.6 చదరపు గజాల విస్తీర్ణంలో స్లాబ్ వేసిన ఇంటి డోర్ నం: 2-66/1. హద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: కె.రామం ఖాళీ స్థలం, పడమర: ఎస్.నారాయణమూర్తి సరిహద్దు గోడ, ఉత్తరం: పి.రామునాయుడు ఖాళీ స్థలం.		

చట్టంలోని సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో మొత్తం బాకీ చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత/లకు సూచించడమైనది. విఫలమైన పక్షంలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన ప్రస్తావించిన 13 (2) సెక్షన్ కింద జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన పిమ్మట తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

తేదీ : 30.01.2025, ప్రదేశము: శ్రీకాకుళం
సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రైతులు తగు సూచనలు పాటించాలి

విశాలాంధ్ర - హిరమండలం : రబీ సాగులో రైతులు తగు సూచనలు సలహాలు పాటించాలని మండల వ్యవసాయఅధికారిని బి సంధ్య అన్నారు. బుధవారం కోరాడ రెవిన్యూ గ్రూపులో ని శుభ లయ గ్రామ రైతులు తో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఏవో సంధ్య మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్లో పెసర, మొక్క జొన్న, మినప, నువ్వు

లు వంటి పంటలకు తెగుళ్లు రాకుండా ముందస్తు జాగ్రత్త లు తీసుకో వాలని రబీ లో ఏమైనా పంటలు కు జబ్బులు వస్తే సచివాలయ వ్యవసాయ అధికారులుకు సంప్రదిస్తే సమస్య పరిష్కారం ఆవు తుందని రైతులతో అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలికల లింగ నిష్పత్తి పెంచాలి : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : బాలికల లింగ నిష్పత్తి పెంచాలని స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ పిలుపునిచ్చారు. బాలికలను రక్షించండి - బాలికలను చదివించండి చాంపియన్ ప్రోగ్రాంను డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కళావేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బుధవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమన్నారు. బాల్య వివాహాలు, తదితర వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వ హించినట్లు చెప్పారు. భ్రూణ హత్యలు అరికట్టాలని, బాలికలను అందరమూ కాపాడు కోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మనలను మనం రక్షించుకోవాలని, ఆడ పిల్లలు పుట్టిన తర్వాత ఎక్కడెక్కడో పడేయడం, అలాంటి వారిని తీసుకొని రక్షించాలని చెప్పారు. అనాదులుగా ఉండకుండా ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. పురుషులతో సమానంగా ఉండాలని, ధైర్యంగా ఉండి ఏదైనా ధైర్యంగా సాదించాలని చెప్పారు. పిల్లల లింగ నిష్పత్తిని మెరుగుపరచాలని, లింగ సమానత్వం, మహిళా సాధికారతను సాధించాలని పిలుపునిచ్చారు. ఆడ పిల్లల విద్య, భాగస్వామ్యాన్ని ప్రోత్స హించాలన్నారు. క్షీణిస్తున్న బాలల లింగ నిష్పత్తి పెంచి ఆడపిల్ల జనన రేటుతో పాటు ఉద్యోగం, వ్యాపారం, రక్షణ మొదలగు రంగాల్లో ప్రోత్స హించాలన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి. శాంతి శ్రీ మాట్లాడుతూ భేటీ బచావో బేటి పడావో ప్రధానమంత్రి దేశంలో లింగ వివక్ష మరియు మహిళా సాధికారత గురించిన ఆందోళనలను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం బేటీ బచావో, బేటీ పఢావో పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. బేటీ బచావో, బేటీ పఢావో అనే పేరు 'ఆడపిల్లను రక్షించండి, ఆడపిల్లను చదివించండి' అని అనువదిస్తుందని తెలిపారు. లింగ పక్షపాతానికి వ్యతిరేకంగా పౌరులకు అవగాహన కల్పించడం, బాలికల సంక్షేమ సేవల సామర్థ్యాన్ని మెరుగుపరచడం ఈ పథకం లక్ష్యమన్నారు. ఆడ బిడ్డలు పుట్టిన తర్వాత పెంటకుప్పల్లో పడేయడం, డస్ట్ బిన్ లలో పడేస్తున్నారని తెలిపారు. పదివ తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు నగదు బహుమతి అందజేయడం జరుగుతోందన్నారు. 50 మందికి వివిధ రంగాల్లో ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలమురళీకృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య, ఎపిసి శశిభూషణ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ వెంకటరావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ శ్రీలక్ష్మి, సభ్యులు ఎం.గన్నప్పడు, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

రణస్థలంలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర - రణస్థలం : మండలంలో రణస్థలం పంచాయతీలో వ్యవసాయశాఖ పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు సమక్షంలో నిర్వహించడం జరిగింది. రైతులకుకి ఆధునిక సాంకేతికతని, సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకునే విషయ పరిజ్ఞానం ని రైతులకు అందించడం ఈ పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని వ్యవసాయఅధికారి విజయ భాస్కర్ వివరించారు. ప్రస్తుతం ఉన్న వాతావరణం దృష్ట్యా మొక్కజొన్నలో తెగులు మరియు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది కనుక వ్యవసాయ అధికారులు సూచనలు మేరకు పురుగు మందులు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మంత్రి కింజరాపు కలిసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరిపురం

విశాలాంధ్ర - కొత్తూరు : బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిరిపురం తేజేశ్వర రావు బుధవారం రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని మర్యాద పూర్వకంగా కలిశారు. బీజేపీ టెక్కలి నియోజకవర్గం నాయకులతో కలిసి అచ్చెన్నాయుడుతో సమావేశమయ్యారు. జిల్లా సమస్యలు, నామినేటడ్ పదవుల్లో బిజెపి కార్యకర్తలకు ప్రాధాన్యం కల్పించటం తదితర. అంశాలపై చర్చించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు సిరిపురం తేజేశ్వరరావును అచ్చెన్నాయుడు అభినందించారు. శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జి, గొద్దు భాగ్య లక్ష్మి, నడుపూరు లక్ష్మీనారాయణ, బూరె నరేంద్ర చక్రవర్తి, జన్ని పరమేశ్వర రావు, మండలాధ్యక్షులు జరజాన రాంజీ, మెట్ట తిరుమల రావు, ఎదురు కామరాజు, శాసనపురి శ్రీను, పిన్నింటి ఉమాబాబు, తాతారావు తదితరులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర - హిరమండలం/పాతపట్నం : పాతపట్నం మండలంలో గల తెంబూరు గ్రామానికి చెందిన సందపు దూర్యోధనరావు కుమారుడు సందపు దిజ్వనంద్ 4 1/2 సం" రాలు అబ్బాయికి చెవి వినికిడి సంభందించిన సమస్యతో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో ముఖ్యమంత్రి సహాయానిధికి దరఖాస్తు చేసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆయనకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 5,33,624/-రూపాయిలు పత్రాలను పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యులు మామిడి గోవిందరావు బుధవారం అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా నిధులు అందిస్తున్నారు. అలాగే ఈ నియోజకవర్గంలో గత పాలకులు ఏరోజైనా సీఎం సహాయనిధి కోసం ఒక్క దరఖాస్తు అయిన చేయలేదని నియోజకవర్గ ప్రజలకు గుర్తు చేశారు.

ప్రకృతి పర్యావరణ వనరలను పరిరక్షించండి : జనసేన నాయకులు హరీష్ శ్రీకాంత్

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ ప్రాంతంలో ప్రకృతి పర్యావరణ వనరులను పరిరక్షించాలని జనసేన నాయకులు హరీష్ కుమార్ శ్రీకాంత్, కోన కృష్ణారావులు కోరారు. ఈ మేరకు బుధవారం పలాస ఆర్డిఓ కార్యాలయం ఏవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలనలో ప్రభుత్వ ఆస్తులు అనేక ఆక్రమణలు జరిగాయని, ఈ విషయమై సాక్షాత్తు ఎమ్మెల్యే గౌతు శిరీష స్వయంగా భూ అక్రమాలు మరియు ప్రభుత్వ ఆస్తులను కొంత మంది ఆక్రమణ దారుల దుర్వినియోగంపై గతంలో ఆందోళనను వ్యక్తం చేశారని అధికారులకు గుర్తు చేశారు. ప్రభుత్వ చెరువులు, కొండలు పరిరక్షణ మరియు ఇప్పటికే ఆక్రమణకు గురైన వాటినీ స్వాధీన పరచడంపై కార్యాచరణ విషయాలపై జనసేన నాయకులు రెవెన్యూ అధికారులతో చర్చించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆక్రమణలు తగ్గుముఖం పట్టాయని కానీ గత పాలనలో జరిగిన ఆక్రమణలను అధికారులు పట్టించుకోక పోవడం ప్రజానీకానికి ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే శిరీష కూడా సంబంధిత అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించినప్పటికీ అధికారులు అక్రమణలను స్వాధీనపరిచే కార్యరూపం రూపు దాల్చలేదని అన్నారు. పలాస అభివృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న సహకారంతో కొత్త అభివృద్ధి సంస్థలు పెట్టాలంటే స్థల కేటాయింపు సమస్యలు తల్లెత్తైయే పరిస్థితి రాకుండా ప్రభుత్వ ఆస్తులు పరిరక్షణ అవసరం అని అన్నారు. అలాగే మందస మండల పరిసరాలలో కొన్ని గుర్తించిన స్థలాల్లో రాత్రి వేళల్లో కొందరు అక్రమంగా కంకర తవ్వకాలు జరుపుతున్నారని, పర్యావరణ పరిరక్షణకు కంకర తవ్వకాల పై కుడా రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలని జనసేన పార్టీ నాయకులు హరీష్ కుమార్ శ్రీకాంత్, కృష్ణారావులు కోరారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జనసేన ఇంఛార్జి

విశాలాంధ్ర - టెక్కలి : పెద్దరోకళ్ళపల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు వాకాడ చంద్రమౌళి తండ్రి భాస్కరరావు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్ కుమార్ బుధవారం పరామర్శించారు. అనంతరం కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఏం జరిగింది ఎలా మృతి చెందారు అని జన సైనికుడిని అడిగి తెలుసుకున్నారు. మీ కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఆయనతో పాటు జనసేన నాయకులు కుమార్, పేడాడ త్రివేణి, గిరి,అశోక్, నాగరాజ తదితరులు ఉన్నారు.

అపరాలసాగు లాభసాటిగా ఉంటుంది : ఏఓ అప్పారావు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఖరీఫ్ వరి పంట అనంతరం రెండవపంటగా సాగుచేస్తున్న అపరాల సాగు లాభ సాటిగా ఉంటుందని సంత బొమ్మాలి మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు అన్నారు. మండలంలోని కాశీపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి రైతులకు పలుసూచనలు చేశారు. వరి పంటకు ధీటుగా ఆదాయం ఇవ్వగల పంట అపరాలని అన్నారు. మేలైన అధునాతన హైబ్రిడ్ అపరాల రకాల ఎంపిక, విత్తన శుద్ధి, నీటిలో కరిగే ప్రధాన పోషకాల పిచికారీ ద్వారా, తొలి దశల్లో పోషకాలను అందించడం, ముందస్తుగానే పురుగులు తెగుళ్ల నియంత్రణ వంటి వివిధ యాజమాన్య పద్ధతులు అవలంభించాలని అన్నారు. అపరాల సాగును లాభసాటిగా మార్చుకోవడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకురాలు మహంతి అపర్ణ, సంక్షేమ సహాయకురాలు అప్పిని కల్యాణి, అభ్యుదయ రైతులు లమ్మత చక్రవర్తి, లమ్మత సద్గుణమూర్తి, మార్పు భీమారావు, నాయప్ప, అప్పన్న, బెందాలం వెంకటరమణ, బంటు అప్పారావు, ధర్మారావు, వసంతరావు పాల్గొన్నారు.

స్మశాన ఆక్రమణల తొలగింపు దిశలో పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర - పోలాకి : మార్కెట్‌కి దగ్గరలో ఉన్న నరసాపురం జంక్షన్ మెయిన్ రోడ్డు ప్రక్కనే ఉన్న స్మశానము చుట్టూ కొందరు ఆక్రమనలు తొలగించే దిశలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పారిశుధ్య పనుల్లో భాగంగా స్మశాన ప్రాంతం జెసిబి తో సదును చేస్తున్నట్లు ఈవోపీఆర్డి పద్మావతి పంచాయతీ సెక్రెటరీ చంద్రరావు తెలిపారు. పంచాయతీలో ఎక్కడికి అక్కడ ఆక్రమణలు పేరుకుపోవటం దృశ్య పంచాయతీ కార్యదర్శులకు కాపలా తప్పడం లేదు. మార్కెట్లో ఉన్న చెత్త చదారాన్ని ఎప్పటి కప్పుడు తొలగించే బాధ్యత పంచాయతీపై ఉండే ఉంది. గ్రామపంచాయతీ అభివృద్ధి చెందాలంటే అందరూ ఐకమత్యంతో ప్రోత్సహించి సహ కరించాలని తెలిపారు.

పశువుల ఆరోగ్య పరిరక్షణలో శ్రద్ధ తీసుకోవాలి

జిల్లా పశుగణాభివృద్ధి సంఘం డీడీ డాక్టర్ సత్యప్రకాష్

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : పశువుల ఆరోగ్య పరిరక్షణలో రైతులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని జిల్లా పశు గణాభివృద్ధి సంఘం డీడీ డాక్టర్ సత్యప్రకాష్ అన్నారు. బుధవారం మండలం పెద్ద బొడ్డపాడు లో పశు ఆరోగ్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోలిస్తే పాల దిగుబడి గణనీయంగా పెరిగిందని అన్నారు. మేలైన పశు జాతులను ఎంచుకోవడం ద్వారా ఇది సాధ్యమైందని వివరించారు. కృత్రిమ గర్భధారణ వలన మంచి ఫలితాలు కనిపిస్తున్నాయి అన్నారు. వ్యవసాయం లో దుక్కి పశువుల అవసరం తగ్గిందని, ప్రస్తుతం పాడి పశువుల పోషణకు రైతులు ముందుకు వస్తున్నారు అన్నారు. ఆధునిక పద్దతులు ద్వారా లింగ నిర్ధారణలో పాడి పశువులు అభివృద్ధి దిశగా ఇంజక్షన్ లు అందుబాటులోకి వచ్చాయి అన్నారు. ఈ విధానంలో 90 శాతం వరకు పాడి పశువుల ఉత్పత్తి జరుగుతుంది అన్నారు. ఏదైనా పరిస్థితులలో పాడి పశువులు కాకుండా కాడె పశువులు పుడితే ఇంజక్షన్ కోసం రైతులు చెల్లించిన రూ. 500 తిరిగి చెల్లించడం జరుగుతుంది అన్నారు. పశుగణాభివృద్ధి సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 50 ఆవులకు చూడి పరీక్షలు జరిపి ఇంజక్షన్ లు వేసి పోస్టర్ లను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు సూరాడ మోహనరావు, ఎడి మట్ట రవికృష్ణ, పశు వైద్యాధికారి మెట్ట పాపారావు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దుంపల వల్లభరావు, ఉప సర్పంచ్ దుంపల గోవిందరావు, వెటర్నరీ సహాయక అధికారి గుంట దేవేంద్ర, తమ్మినాన రంగారావు, తేజేశ్వరరావు, కర్నుడు, గోపాలమిత్ర సిబ్బంది పాల్గొన్నారు.

మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టాలి

విశాలాంధ్ర - టెక్కలి : మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టాలని ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ఇప్పిలి జగదీశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా రావివలస గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి, మౌలిక సదుపాయాలను గురించి ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం పెడుతున్నారా లేదోనని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ అధ్యక్షులు బడే జగదీశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ సురేష్ బాబు, పి.ఈశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చిన్నబాబు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైకాపా హయాంలో ఆర్థిక వ్యవస్థ దివాలా

- రూ. 10 లక్షల కోట్లు అప్పులు, ఏడాదికి అసలు, వడ్డీనే రూ.71 వేల కోట్లు

- ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర - కవిటి : వైకాపా ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా గాడి తప్పి దివాలా తీసిందని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ప్రత్రిక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత హయాంలో రూ. 10 లక్షల కోట్లు అప్పు తెచ్చారని, వాటికి సంబంధించి ఏడాదికి అసలు, వడ్డీ రూపంలో రూ.71 వేల కోట్లు చెల్లించాల్సి వస్తుందని, దీంతో ఆర్థిక వ్యవస్థపై భారం పడుతుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థను భలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తుందని అన్నారు. ముఖ్యంగా డిగ్రీ ఫీజు రియంబర్స్మెంటు బకాయిలు, చిక్కిలు, కోడిగుడ్లు, వసతి దీవెన, ఆరోగ్యశ్రీ బకాయిలు,ధాన్యం బకాయిలు, ఇరిగేషన్, గృహ నిర్మాణ, ఉపాధిహామీ బకాయిలు రూ.1.40 కోట్లు ఉన్నాయని, అలాగే జగన్ విలాసాలకు,జల్సాలకు వివిధ రూపాల్లో రూ. 19,871.35 కోట్లు ఖర్చు చేశారని ఆ మొత్తం ప్రభుత్వ ఖజానాలో జమ చేయడంతో ప్రభుత్వంపై భారం పడిందని అన్నారు. జగన్ గత ఐదేళ్ల పాలన లోపభూయిష్టంగా మారడంతో ప్రస్తుత ప్రభుతం వాటిని భర్తీ చేసి, ప్రజల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు.

వర్సిటీ తెలుగు విభాగానికి పుస్తకాల బహుకరణ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ తెలుగు విభాగానికి డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ జల్లు సుబ్బారావు బుధవారం పుస్తకాలను బహు కరించారు. రూ.50 వేలు విలువ చేసే భాష, సాహిత్య, అనువాద సంబంధిత 150 పైగా పుస్తకాలను వర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజనికి అందజేశారు. వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, డాక్టర్ కె.ఉదయకిరణ్ పాల్గొన్నారు.

మూగజీవాలుకు ఇన్సూరెన్స్‌లు తప్పనిసరిగా చేసుకోవాలి

ఇప్పిలి జగదీశ్వరరావు ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ డైరెక్టర్

విశాలాంధ్ర - టెక్కలి : యాదవ కుటుంబాలు ఎవరైతే మూగజీవాలు పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారో, అలాంటివారు తప్పని సరిగా మూగజీవాలకు ఇన్సూరెన్స్‌లు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ఇప్పిలి జగదీశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఆంధ్రప్రదేశ్లో 80శాతం మంది యాదవులు కులవృత్తి అయినటువంటి గొర్రెలు, మేకలు, ఆవులు, గేదెలు పెంపకం పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. అయితే కొన్ని సమయాలలో ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు, మూగజీవాలుకు సీజనల్ జబ్బులు వచ్చినప్పుడు మూగజీవాలు అధిక సంఖ్యలో మృతి చెందడం తరచూ చూస్తున్నామని అన్నారు. అలాంటి యాదవ కుటుంబాలకు సహాయం చేయడానికి అధికారులు దృష్టికి సమస్యలు తీసుకుని వెళ్ళినప్పుడు మీరు మూగజీవాలుకు ఇన్సూరెన్స్ లు చేస్తేనే మీకు నష్టపరిహారం అందించగలమని, ఇన్సూరెన్స్ లు లేని పక్షంలో మేము ఏమీ చేయలేమని అధికారులు అంటున్నట్లు తెలిపారు.కనుక యాదవ కుటుంబంకులు ఎవరైతే మూగజీవాలు పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారో,అలాంటివారు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ లు చేయించుకోవాలని ఆయన కోరారు. ఎవరికైనా ఇన్సూరెన్స్ చేయడంపై అనుమానాలు ఉంటే అధికారులతో మాట్లాడి మీ అనుమానాలు నివృత్తి చేసుకొని, మీ యొక్క మూగజీవాలుకు ఇన్సూరెన్స్ లు చేయించుకోవాలని కోరారు.

తండ్యాంలో పశు వైద్య సేవలు

విశాలాంధ్ర - పొందూరు : మండలం తండ్యాం గ్రామంలో లోలుగు పశు వైద్యాధికారి డాక్టర్ దివ్య ఆదేశాల మేరకు గ్రామంలో పాడి పశువులకు పశు వైద్య సిబ్బంది బీహెచ్ వివో లు కొండల నాయుడు, వి.అప్పలరాజు, శ్రీను, బి స్వాతి తో కూడిన సిబ్బంది పాడి పశువులకు వైద్య సేవలు అందించారు. నట్టలు నివరణ మందులు పంపిణీ చేశారు. మేకలకు పారుడు వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పశువుల అనారోగ్యాన్ని తెలిసిన వెంటనే తమ దృష్టికి తేవాలని వారు కోరారు. మేకలు పశువులు పెంపకం పై జాగ్రత్తలు వహించే తీరును విపులంగా వివరించారు.

డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు

విశాలాంధ్ర - టెక్కలి : గంజాయి, మత్తు పదార్థాలు నియంత్రణలో భాగంగా జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో స్థానిక చాకిపల్లి కొత్తూరు గ్రామ సమీపంలో ఉన్న పలు దుకాణాలు, ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో ఉన్న దుకాణాల పరిసరాలు నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో ఎస్ఐ రాము ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.ఆ పరిధిలోని అనుమానిత గంజాయి, గుట్కా దాచి పెట్టేందుకు అవకాశం ఉన్న బ్యాగులలో, సంచిలలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్లతో విస్తీరంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని వారికి ఎప్పటికప్పుడ పలు అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజల ప్రాణాలకు హాని చేసే గంజాయి, మత్తు పదార్థాలను నిర్మించడంలో ప్రజలు, యువత కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మండలాలలో గంజాయి మూలాలను తొలగించడం కోసం స్థానిక పోలీసులు పటిష్టంగా చర్యలతీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో స్థానిక పోలీసులు తదితరులు ఉన్నారు.

భూసార పరీక్షలతో రైతుకు మరింత మేలు

విశాలాంధ్ర - సోంపేట : రైతులు తమ పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు నిర్వ హించడం ద్వారా రైతన్నలకు మరింత మేలు జరుగుతుందని మండల వ్యవసాయాధికారి బొర్ర నర్సింహ మూర్తి పేర్కొన్నారు. మండలం శారదాపురం, విక్రంపురం గ్రామాల్లో బుధవారం మట్టి నమూనాలు తీసే విధానాన్ని రైతులకు వివరించారు. భూసార పరీక్షల ఫలితాలపై రైతులకు అవగాహన కల్పించారు. భూసార పరీక్షల ఆధారంగా సేంద్రీయ ఎరువుల ఆవశ్యకతను వివరించారు. దీని వల్ల సాగు ఖర్చులు తగ్గించుకోవడం, రసాయనిక ఎరువులు వాడకం తగ్గించుకోవడం, భూమిని సంరక్షించుకోవడం, నాణ్యమైన ఉత్పత్తులు సాధించడం జరుగుతుందని పేర్కొ న్నారు. ప్రస్తుతం పలు గ్రామాల పరిధిలో సాగులో ఉన్న నువ్వు పంట విషయంలో రైతులకు మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు భార్గవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

క్లస్టర్ పాఠశాలలపై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి ఆధ్వర్యంలో క్లస్టర్ పాఠశాలలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం క్లస్టర్ పరిధిలో గల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ యూనియన్లు, ఎం ఆర్ సి సిబ్బందితో సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో మోడల్ ప్రైమరీ స్కూల్స్ ,బేసిక్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

ఎట్టకేలకు వీఓఏలకు రెండు నెలల వేతనాలు

విశాలాంధ్ర - సోంపేట : గత ఏడు నెలలుగా వేతనాలు లేక తీవ్ర అవస్థలు పడుతూ సమ్మెకు దిగిన వెలుగు వీఓఏలకు ప్రభుత్వం రెండు నెలల వేతనాలను బుధవారం విడుదల చేసింది. ఇంకా 5 నెలల వేతనాలు బకాయిలుగానే ఉండిపోవడంతో వారిలో ఏమాత్రం ఉత్సాహం కనిపించడం లేదు. వెలుగు ఆధ్వర్యంలో నడుస్తున్న డ్వాక్రా వ్యవస్థలో ఇటు మహిళలకు అటు ప్రభుత్వానికి మరో వైపు బ్యాంకర్లకు మధ్య కీలక పాత్ర పోషిస్తున్న విఓఏల విధులు అన్ని ఇన్ని కావని చెప్పాలి. మహిళా సంఘాలను ఐక్యం చేయడం, వారితో సక్రమంగా పొదుపులు, తీసుకున్న రుణాలకు తిరిగి జమలు వేయించడం, రుణాలకు ఇప్పించడం మొదలైన ఆర్థిక వ్యవహారాలే కాకుండా సామాజిక సర్వేలకు సంబంధించి వివిధ రకాల బాధ్యతలను ప్రభుత్వం వీఓఏలకు అప్పగిస్తోంది. దీనికి తోడుగా నిరంతరం అధికారులతోను, బ్యాంకర్లతోను సమావేశాలు వీరిని మరింత ఒత్తిడికి గురి చేస్తున్నాయి. మరోవైపు మహిళా సంఘాలతో కూడా సమావేశాలు నిర్వహించి సంఘాలు డిపాల్ట్ కాకుండా చూడడంలో చురుకైన పాత్ర వీఓఏలదే. ఉదయం నుంచి రాత్రి వరకు అనేక విధులతో సతమతమయ్యే వీరికి ప్రస్తుతం ఏడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో గత్యంతరం లేక కొన్ని రోజులుగా సమ్మె బాట పట్టడం, ధర్నాలకు దిగడంతో ప్రభుత్వం స్పందించి ఎట్టకేలకు రెండు నెలల వేతనాలను విడుదల చేయడం గమనార్హం. కేవలం రెండు నెలల వేతనాలు పట్ల వీఓఏలు పెదవి విరుస్తున్నారు. అలాగే నిరంతరం బిజీగా విధులు నిర్వహించే వీఓఏల పట్ల ఒకవైపు అధికారులు, మరోవైపు రాజకీయనేతలు చిన్నచూపు చూస్తునే ఉన్నారు. ముఖ్యంగా రాజకీయనేతలు చీటికిమాటికి వీఓఏల పట్ల ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ అవసరమైతే తొలగింపునకు కూడా చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా కొందరు నేతల తీరు పట్ల వీఓఏలు మానసికంగా కృంగిపోతున్నారు. ఇదిలా ఉండగా తామేమి తక్కువ కాదన్నట్లు ప్రభుత్వాలు కూడా వీరి పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయి. వీఓఏలకు మూడేళ్ల ఉద్యోగ బాధ్యతలకు సంబంధించి జీఓలు జారీ చేస్తూ వారిని మరింత టెన్షన్‌కు గురి చేస్తున్నారు. ఇలా అనేక ఒత్తిడిల నడుమ సక్రమంగా వేతనాలకు నోచుకోక కుటుంబ పోషణ భారంగా మారుతూ అనేక మంది వీఓఏలు అప్పులపాలు అవుతూ మానసిక వేదనకు గురౌతున్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన మూడేళ్ల జీఓను వెంటనే రద్దు చేయాలంటూ ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. ఎంతోకాలంగా వీఓఏలుగా పని చేస్తూ సగటున 45 ఏళ్ల వయసులో తొలగించాలన్న ప్రభుత్వ ఆలోచన పట్ల తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ వయస్సులో ఉపాధి వదిలి ఎటు వెళ్లాలంటూ వీఓఏలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ డిమాండ్‌పై కూటమి ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం గమనార్హం.

సమయపాలన తప్పనిసరిగా పాటించాలి : డీఎల్డీఓ

విశాలాంధ్ర - టెక్కలి : సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని డిఎల్డిఓ ఏ అలివేలు మంగమ్మ అన్నారు. ఈ సందర్భంగా మండలంలో స్థానిక 1 సచివాలయాన్ని బుధవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సచివాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, 100శాతం సిబ్బంది సమయానికి సచివాలయానికి హాజరుకావాలని సూచించారు. అనంతరం సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది హాజరు పట్టికను, పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయానికి వచ్చిన ప్రజలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలని తెలిపారు. సచివాలయంలో జరుగుతున్న ఆధార్ కేంద్రాన్ని సందర్శించి, ఎలా జరుగుతుందని, ఇప్పటి వరకు ఎంత మందికి చేశారని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలలో సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి : మంత్రి అచ్చెన్న

వైద్యులు సమయపాలన పాటించాలని ఆదేశం

విశాలాంధ్ర - టెక్కలి/కోటబొమ్మాళి : రోగులకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వైద్యులను ఆదేశించారు. బుధవారం కోటబొమ్మాళి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు సమయపాలన పాటించాలని, వైద్యులకు పలు సూచనలు జారీ చేశారు. రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఓపి విభాగానికి వెళ్లి రోజుకి ఎంతమంది రోగులు వస్తున్నారని సిబ్బందికి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి సిబ్బంది హాజరు పట్టికను వివిధ రికార్డులను పరిశీలించారు. వివిధ విభాగాలలో ఉన్న గదులను పరిశీలించి స్థానిక సిబ్బందితో మాట్లాడి రోగులకు అందుతున్న సేవలు గురించి తెలుసుకున్నారు. తమ వార్డులలో వైద్యులు ఎప్పుడూ రోగులకు అందుబాటులో ఉండాలని బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని వైద్యులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో యువత ముందంజలో ఉండాలి : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : యువత అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం) లో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో అంతర జిల్లా (కర్నూలు) ఎన్వైకే వలంటర్ల శిక్షణా తరగతుల్లో బుధవారం పాల్గొన్న ఆయన మాట్లాడారు. దేశ భవిత యువతపైనే ఆధారపడి ఉందని, యువత అవకాశాలను అందిపుచ కోవాలన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు సిద్ధం చేసు న్నారన్నారు. స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం స్ఫూర్తితో యువత ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. యువత వ్యసనాల బారిన పడకుండా జీవితాన్ని చక్కగా తీర్చిదిద్దుకోవాలన్నారు. నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ కె.వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ యువతకు వ్యక్తిత్వ వికాసం పెంపొందించే కార్యక్రమాలతో పాటు, జిల్లా సంస్కృతిని చాటే వివిధ కేం ద్రాల సందర్శన కార్యక్రమాలను ఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో శివానీ యాజమాన్య ప్రతినిధులు సాయినాధరెడ్డి, పి.దుర్గాప్రసాదరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీటీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అప్పలనాయుడు పనితీరు భేష్...

టీడీపీ మీటింగ్లో ప్రశంసించిన సీఎం

విశాలాంధ్ర - రణస్థలం/అమరావతి : ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్ర ఎంపీలతో అమరావతి- వారి క్యాంప్ ఆఫీస్ వద్ద నిర్వహించిన టీడీపీపీ మీటింగ్లో, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు వారి నియోజకవర్గ సమస్యలను, పార్టీ కార్యకర్తల వ్యక్తిగత సమస్యలను, ప్రజల సమస్యలను, జిల్లా కార్యచరణకు సంబంధించి పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లడంతో సీఎం చంద్రబాబు విజయనగరం ఎంపీ పనితీరుపై ప్రశంసిస్తూ అన్ని అంశాల్లోని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అద్భుతంగా రాణిస్తున్నారని, ఒకవైపు ప్రజాక్షేత్రంలో సమస్యలను నేరుగా క్షుణ్ణంగా పరిశీలించి వాటిని సరైన మార్గాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో గాని, అలాగే ప్రతి అంశాన్ని పార్లమెంట్లో ప్రస్తావించడంలో గాని మెంబర్ ఆఫ్ పార్లమెంట్ గా భేష్ అనిపించుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు.

పౌరసరఫరాల మంత్రి 'నాదేండ్ల'ని కలిసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

ధాన్యం కొనుగోలు చేయాలని వినతి

విశాలాంధ్ర - నరసన్నపేట : రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, నాదేండ్ల మనోహర్ను బుధవారం ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి విజయవాడలో వెలగపూడి సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి, మనోహర్కు ఎమ్మెల్యే, రమణమూర్తి పుష్పగుచ్ఛమందించి, వ్యవసాయ ఆధారిత నియోజకవర్గమైన నరసన్నపేటలో ధాన్యం కొనుగోలు పరిమితి పూర్తయిందని, ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం సుమారు 36,000మెట్రిక్ టన్నులు ఉందని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి, మనోహర్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి, అధికారులతో చర్చించి, తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అంబేద్కర్ సేవలను గుర్తించింది బీజేపీ

విశాలాంధ్ర - నరసన్నపేట : స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలో డా.బి.ఆర్.అంబేద్కర్ సేవలు గుర్తించింది భారతీయ జనతా పార్టీయేనని నియోజకవర్గ బి.జే.పి నాయకురాలు, గొద్దు భాగ్యలక్ష్మీ అన్నారు. బుధవారం స్థానిక బి.జే.పి కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ భారత ప్రధాని, నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు భారత్ సంవిధాన్ గౌరవ్ దివస్లో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బిసి అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి, వారి అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి పనిచేస్తున్నాయని తెలిపారు. మోడీ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్కు భారతరత్న బిరుదు గౌరవించటంతో పాటు పంచతంత్రం పేరుతో అంబేద్కర్ జీవితంలో ఐదు ప్రధాన ప్రాంతాలను ఎంపిక చేసి, వాటిని స్మారక చిహ్నాలుగా గుర్తించే ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. అసమానతలు లేని సమాజ స్థాపన కోసం అంబేద్కర్ కలలు కన్న పరిపాలన అందించే సామర్థ్యం ఒక్క మోడీకి మాత్రమే ఉన్నదన్నారు. అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం కారణంగా దేశంలో ఒక సామాన్యుడు ప్రధాన మంత్రి కాగలిగారని భాగ్యలక్ష్మీ అన్నారు.

జీవో 117 సవరణల మెమోకు విరుద్ధంగా విద్యార్థుల మ్యాపింగ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జీవో 117 సవరణల మెమెకు విరుద్ధంగా విద్యార్థుల మ్యాపింగ్ జరుగుతుందని, దాన్ని వెంటనే ఆపాలని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ ఒక ప్రకటనలో తెలిపారు. 117 సవరణల పేరుతో విడుదల చేసిన మెమోలో 1నుండి 5తరగతుల వరకూ 60మంది పిల్లలున్న పాఠశాలలలో పంచాయతీకి ఒకటి మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేయాలని, మోడల్ ప్రైమరీ పాఠశాలలు కాని వాటిని బేసిక్ ప్రైమరీ పాఠశాలగా కొనసాగించాలని, ఒక పంచాయతీ లో ఒకటి కూడా మోడల్ ప్రైమరీ పాఠశాల చేసేందుకు పూర్తిగా వీలు కాని పక్షంలో తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థులను సమీప పాఠశాలలలో మ్యాపింగ్ చేయవలసి వస్తే తల్లిదండ్రులు కమిటీ తీర్మానం ఆమోదం తీసుకోవాలని స్పష్టంగా మెమో లో ఉందన్నారు. దానికి విరుద్ధంగా తల్లిదండ్రులకమిటీ తీర్మానాన్ని పక్కన పెట్టి విద్యార్థులు మ్యాపింగ్ ని జిల్లాలో విద్యాశాఖ అధికారులు పూర్తి చేసి తదుపరి సమాచారాన్ని హెడ్మాస్టర్లకి పలువురు మండల విద్యాశాఖ అధికారులు తెలియజేయడం నిబంధనలకు విరుద్ధం కాదా అని ప్రశ్నించారు. నిన్న కూడా విద్యాశాఖా మంత్రి పాఠశాల విద్యా శాఖ, ఇంటర్మీడియట్ల విద్యపై అధికారులతో జరిగిన సమీక్షలో జీవో 117 ఉపసంహరణలపై క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ చేసి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గాన్ని సూచించాలని చెబుతుంటే దానికి విరుద్ధంగా అధికారులు విద్యార్థుల మ్యాపింగ్ ను పూర్తి చేయడం పూర్తిగా నిబంధనలను ఉల్లాంఘించడమేనని అధికారుల వారి నిర్ణయం ఉపసంహరించు కోవాలన్నారు.

టీడీపీ ఎమ్మెల్యేలతో బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం వరుస భేటీలు

ఎమ్మెల్యే మామిడిని, టీడీపీ జిల్లా అధ్యక్షులు కలమటలను కలిసేనా..?

విశాలాంధ్ర - కొత్తూరు : నూతన బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వర్ రావు జిల్లాకు చెందిన కూటమి టీడీపీ ముఖ్యులు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు రాష్ట్ర మంత్రిమ కింజరాపు అచ్చనాయుడులను టీడీపీ, ఎంఎల్ఏలు గోందు శంకర్, బగ్గు రమణ మూర్తి, బెందలం అశోక్లును కలిసారు ఇది. ఓ మంచి వరవడి అదే విధంగా పాతపట్నం. ఎంఎల్ఏ మామిడి గోవిందారావును, జిల్లా టీడీపీ అధ్యకులు కలమట వెంకట రమణలను బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం కలుస్తారా?.కలవరా ? వేచి చూడాలి ఏం.ఎల్.ఏ మామిడికి సిరిపురంల మధ్య రాజకీయంగా గిట్టదు.? మరి టీడీపీ జిల్లా అధ్యక్షులు. కలమటల మధ్య కూడా అంతే.

మొక్కజొన్న వేరుశనగ పంటల యజమాన్యం సస్యరక్షణ పై సూచనలు

విశాలాంధ్ర - జలుమూరు : రబీ పంటలు నువ్వులు, వేరుశనగ, మొక్కజొన్న తదితర పంటల యాజమాన్యం సస్యరక్షణ చర్యలు గూర్చి రైతులకు జలుమూరు మండల వ్యవసాయ అధికారి కే సురేష్ పలు సూచనలు అందజేశారు. బుధవారం టి లింగాలపాడు, లింగాలవలస రైతు కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సానుకూలంగా లాభాలు వచ్చే పంటలపై ఆసక్తి చూపితే మరింత అభివృద్ధి చెందుతారని వ్యవసాయ అధికారి సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సిబ్బంది పలువురు నేతలు రైతులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించండి : ఎస్ఓ

విశాలాంధ్ర - జలుమూరు : మండల పరిధిలో అన్ని గ్రామాల్లో ప్రభుత్వం అందించే పింఛన్లు సరైన సమయంలో లబ్ధిదారులకు అందించాలని గ్రామస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి మంద లోకనాథం అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన మండల స్థాయి అధికారుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం పై దృష్టి సారించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత గ్రామస్తు అధికారులపై ఉందని ఆయన అన్నారు. ఆయనతోపాటు ఎంపీడీవో మోహన్ కుమార్, తాసిల్దార్ కే విజయలక్ష్మి, మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరుతడి పంటలతో రైతుకు లాభాలు

విశాలాంధ్ర - కవిటి : రబీలో ఆరుతడి పంటలతో రైతులకు లాభాలు చేకూరు తాయని వ్యవసా యాధికారి బి.దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం పుక్కళ్లపాలెం, కొజ్జిరియా గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సోడి నారు మడులను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం రాగి పంటతో పాటు చిరు ధాన్యాల ఆవస్యకతను వివరించారు. ప్రతీ రైతు రబీ పంటను ఈ పంటలో నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే కొబ్బరి చెట్లు ఉన్న రైతులు భీమా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీ కళ్యాణ్, వ్యవసాయ సహాయకులు లోహిత్, సర్పంచ్ ఉప్పాడ నీల, ఉప్పాడ గిరి, గువ్వాడ గుణవతి, ఉమాపతి, రైతులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని విధ్వంసం చేసే థర్మల్ పవర్ ఆపాలి

- ఆదివాసి గ్రామాలను అంధకారం చేయొద్దు..

ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి

విశాలాంధ్ర - శ్రీకాకుళం కలెక్టరేట్ : శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలో సరుబుజ్జిలి, బూర్జ మండలాల పరిధిలో గల వెన్నెలవలస, లక్ష్మీపురం, శ్రీరామంవలస, మదనాపురం, బొడ్లపాడు, అడ్డూరిపేట, జె.విపురం సోమదలవలస, గోపిదేవిపేట ఆదివాసీ గ్రామాల పరిధిలో 3200 మెగావాట్ల సామర్థ్యం గల థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటు ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబయోగి డిమాండ్ చేశారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం ఏడు రోడ్ల జంక్షన్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వాబ.యోగి మాట్లాడుతూ విదేశాల్లో నిషేధించబడిన పర్యావరణాన్ని నాశనం చేసే థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పవర్ ప్లాంట్ నిర్మాణం వల్ల ఎక్కడ ఉన్నటువంటి పర్యావరణంతో పాటుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గు ఆధారతి ప్లాంట్ వలన ఈ ప్రాంతం మొత్తం దుమ్ము దూలితో నిండిపోయి పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలతో పాటుగా కొండకోనల్లో ఉన్నటువంటి వన్య ప్రాణులు సైతం తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఇది ప్రాంతంలో వెన్నెలవలస నవోదయ స్కూల్ అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాల ఉన్నాయి. వంశధార నాగావళి నదుల నీటిని వ్యవసాయానికి కాకుండా ఈ పవర్ ప్లాంట్ అవసరాలకు నీరు ఉప యోగించే పరిస్థితి వస్తుందని దీనివల్ల రైతాంగం కూడా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్ వల్ల ఆదివాసులు సాగు చేస్తున్న పోడు వ్యవసాయం నాశనం అవుతుంది. ఆదివాసి గ్రామాలుకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తక్షణమే ఈ ప్రతిపాదన విరమించుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఇప్పటికే సోంపేట కాకరపల్లి ప్రాంతాల్లో వచ్చిన పవర్ ప్లాంట్లకు వ్యతిరేకంగా అక్కడ ప్రజలు తిరుగుబాటు చేసి ఆరుగురు ప్రాణాలు సైతం కోల్పోయారు శ్రీకాకుళం జిల్లా అను ప్రయోగశాలగా మార్చవద్దని అన్నారు. ఆమదాలవలస నియోజకవర్గ అభివృద్ధి చెందాలి అభివృద్ధి చేయాలనుకుంటే ఆముదాలవలస ప్రజలు యొక్క చిరకాల కోరిక సుగర్ ఫ్యాక్టరీ ఓపెన్ చేసి ఆమదాలవలస నియోజకవర్గానికి అభివృద్ధికి తోడ్పడాలి, వ్యవసాయం అభివృద్ధి ఇండస్ట్రీస్ తీసుకు రావాలని, ప్రభుత్వానికి కోరారు. సోంపేట థర్మల్ పవర్ ప్లాంట్ జీవో నెంబర్ 1107 అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం. తేదీ.09.09.2015 రద్దు చేసిన విషయం ప్రభుత్వానికి గుర్తు చేశారు. మళ్లీ ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆదివాసీలకు అన్యాయం చేయాలని చూస్తుందని వాబయోగి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ కుమార్ మాట్లాడుతూ సరుబుజ్జిలి బూర్జ మండలాల పరిధిలో నిర్మిస్తున్న థర్మల్ పవర్ ప్లాంట్ వలన అక్కడ ప్రజల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని తక్షణమే దీనిని విరమించుకోవాలని వినాశకర పరిశ్రమలకు శ్రీకాకుళం జిల్లాను ప్రయోగశాలగా మార్చవద్దని, పర్యావరణాన్ని పచ్చదనాన్ని ప్రకృతి వనరుల్ని ఎటువంటి నష్టం కలిగించని పరిశ్రమలను నెలకొల్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు గురాడి అప్పన్న, ఆదివాసి జేఏసీ కార్యదర్శి బిడ్డకు ఉమా మహేశ్వరరావు, ఆదివాసి సంక్షేమ పరిషత్తు బూర్జ, సరుబుజ్జిలి మండల అధ్యక్షులు,సవర శోభన్, సవర సింహాచలం, సురేష్ దొర, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కార్యవర్గం సభ్యులు గణేష్, వెంకటేష్, మాజీ సర్పంచులు ఆదినారాయణ, కిరణ్ కుమార్, సూర్యనారాయణ, రమణ, రవి కాంత్, పెద్ద సంఖ్యలో ఆదివాసీలు ప్రజలు పాల్గొన్నారు.

రహదారి భద్రత... ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రంలో స్థానిక ఏపీఎస్ఆర్టీసీ డిపో కేంద్రంలో బుధవారం జాతీయ రహదారి భద్రతా మహోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్రైవర్లు తప్పనిసరిగా రహదారి భద్రత పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు నాలుగు దిక్కులను పరిశీలిస్తూ వాహనాలు నడపాలని అన్నారు. జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రహదారి భద్రత మహోత్సవాలలో భాగంగా వాహనదారులు, ప్రజలు, విద్యార్థులను భాగ్యస్వామం చేసి రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆర్టీవో డి.సంజీవరావు మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అన్నారు. ప్రతి వాహనానికి సంబంధించిన లైసెన్స్, సి బుక్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ లాంటి ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా వాహనంలో ఉంచి వాహనాలు నడపాలని అన్నారు. అర్బన్ సీఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రహదారులపై వాహనదారులు మద్యం సేవించి వాహనాల నడపకూడదు అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. రాష్ డ్రైవింగ్, అతివేగం అత్యంత ప్రమాదకరమన్నారు. ముఖ్యంగా సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. కార్లో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ను ధరించడం దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణించరాదని, ఇలా వివిధ అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ డిపో అధికారులు, సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

ప్రజా భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాల నివారణ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. వర్సిటీలో ఎన్ఎస్ఎస్ యూనిట్-7 ఆధ్వర్యంలో బుధవారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసు యంత్రాంగంతో పాటు ప్రజల చైతన్యవంతమైన భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చన్నారు. ఎచ్చెర్ల ఎస్ఐ వి. సందీప్కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.వనజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.రాజశేఖరరావు, ఎన్ఎస్ఎస్ పీవో టి.భవానీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

అభివృద్ధికి ఆటంకం- పట్టించుకోని విద్యుత్ యంత్రాంగం

విశాలాంధ్ర - పొందూరు : రహదారులు రోడ్లు నిర్మాణానికి సర్కారు ఎంతో మంచి ఉద్దేశంతో కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి, ప్రతి పల్లె రోడ్లు అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నా విద్యుత్ శాఖ అధికారులు కళ్లప్పగించి చూస్తున్నారే తప్ప రోడ్లకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించడంలో నిర్లక్ష్యం వహించుట ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదంటూ తాడివలస సర్పంచ్ తమ్మినేని మన్నెమ్మ ధ్వజమెత్తారు. రహదారి రోడ్లు వేగంగా పూర్తి చేయాలని సర్కారు ఆదేశిస్తుంటే? విద్యుత్ అధికారులు మాత్రము నిబంధనల ప్రకారం డిడి తీయవలసిందేనని విద్యుత్ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. సర్కారు స్తంభాలు మార్పుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయక పోవడం మధ్యలోనే కాంట్రాక్టర్లు రోడ్డు నిర్మాణాలు నిలుపుదల చేస్తున్నారు. వీటి కారణంగా పురవీధుల్లో ప్రజలు నడవడానికి అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏటికొప్పాక బొమ్మలు శకటానికి మూడో స్థానం రావడం రాష్టానికి గర్వకారణం

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఢిల్లీలో ఈ నెల 26న జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరువున ప్రదర్శించిన ఏటికొప్పాక బొమ్మలు శకటాల ప్రదర్శనల్లో జాతీయ స్థాయిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంకు మూడో స్థానంలో నిలవడం అభినందనీమయని, రాష్టానికి గర్వకారణం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మన సంస్కృతి చాటే సాంప్రదాయ బొమ్మలకు జాతీయ స్థాయిలో పురస్కారం దక్కడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు పరేడ్ శకటాల ఫలితాలను రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించినట్లు తెలిపారు.

బాలికలను రక్షించండి చదివించండి

విశాలాంధ్ర - జలుమూరు : జిల్లా బాలిక సంరక్షణ విభాగం వారు ఆధ్వర్యంలో బుధవారం బిఆర్ అంబేద్కర్ కళావేదిక ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బాలికలను రక్షించండి బాలికలను చదివించండి కార్యక్రమంలో సారవకోట మండలం మూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మాస వరపు మధుశ్రీ కి 600 గాను 593 మార్కులు వచ్చిన సందర్భంగా శ్రీకాకుళంలో పలు బహుమానాలు అందజేశారని అవలింగి జేబీటి పాఠశాల వ్యవస్థాపకులు జోగు మోహన్ గాంధీ తెలిపారు. శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకరరావు జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జ్ఞాపకల మరియు 200 రూపాయల నగదులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

నిబంధనలు పాటించని పెట్రోల్ బంక్ యాజమాన్యం...!

- బైకు లో చెలరేగిన మంటలు...
- మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది
- విలేకరులపై విరుచుకుపడ్డ యాజమాన్యం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస పట్టణంలో గల లెప్పర్స్ కాలనీ సమీ పంలో ఉన్న పెట్రోల్ బంకు నిబంధనలు పాటించడం లేదని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. ఈ బంకులో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు ఏవి అమలు చేయడం లేదని వాహన దారులు చాలా రోజుల నుంచి అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ అధి కారులు ఎవరు పట్టించుకోవడం లేదని పలు ఆరోప ణలు ఉన్నాయి. ఇందుకు ఉదా హరణగా బుధవారం సరుబుజ్జిలి మండలం కొండవలస గ్రామానికి చెందిన అల్లాడ రాజు బైకు శ్రీకాకుళం వెళ్లడానికి పట్టణంలో ఉన్న బంకుకు పెట్రోల్ కొట్టించారు. పెట్రోల్ కొట్టిన వెంటనే మూత పెట్టి బైకు స్టార్ట్ చేసే క్రమంలో ఒక్క సారి మంటలు బండి నుంచి మంటలు ఎగిసి పడటంతో బంకు సిబ్బంది ఆ బైకును రోడ్డు మీదకు లాగి వేశారు. మంటలను అదుపు చేయడం ఎవరివల్ల కాలేదు. ఫైర్ సిబ్బంది చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అక్క డికి చేరుకొని మంటలను అదుపు చేశారు. యాజమా న్యం నిర్లక్ష్య వైఖరిని స్థానికులు వ్యతి రేకించారు. మంటలు చెరరేగి ప్రమాదం సంభవించిన సమయంలో కూడా యాజమాన్యం స్పందించకపోవడం వారి దుస్థి తికి అర్థం పడుతుంది.

బంకులో నిబంధనలకు నీళ్లు... యజమానులు పెట్రోల్ బంకుల్లో కనీసం ఫైర్ సేఫ్టీ మిష న్లు లేవు, ఇసుక మూటలు లేవు. చివరకు బైకు పరి సర వాహన యజమానులు వచ్చి రోడ్డు సైడ్ ఉన్న ఇసుకను, నీళ్లతో తెచ్చి బైకు నుండి వస్తున్న మంట లను అదుపు చేశారు. ఏదైనా ప్రమాదం సంభవించిన ప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేసేందుకు ఫోన్ నెంబర్లు కూడా కనిపించవు. బంకులలో వసతు లలో లేని పై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ కూ డా కానరాదు. ప్రమాదానికి కారణమైన బైకు యజమాని రాజు మాట్లాడుతూ పెట్రోల్ వేసి మూత పెట్టి క్లిక్ కొట్టినప్పటికీ పెట్రోల్ ట్యాంక్ నుండి ఒక్కసారి మంట లను వచ్చాయని, పెట్రోల్ నాణ్యత ప్రమాణాలు లేక పోవటం వల్లే నా బైకు పూర్తిగా బూడిదైందని వాపో యారు. కనీసం నిబంధనలు పాటించకపోయిన ఇబ్బం ది అటు తూనికలు కొలతలు అధికారులు కనీస చర్య లు చేపట్టిన పాపాన పోలేదు. యాజమాన్య నిర్లక్ష్యం అధికారుల మెతక వైఖరి విరసి వినియోగదారునకు శాపంగా మారాయి.

విలేకరులపై విరుచుకుపడ్డ యాజమాన్యం... ప్రమాదం జరిగిన సమయంలో మీడియా కవరేజ్కు వచ్చిన విలేకరులపై యజమాని తురుసుగా వ్యవహ రించారు. లక్ష్మణ్ రాజు ఫీల్డింగ్ స్టేషన్లో యజమానులతో పాటు సిబ్బంది కూడా విరుచుకు పడటం గమ నార్హం. తమ అనుమతి లేకుండా వీడియోలు తీయడ మేమిటి అని గొల్ల రాజు బ్రదర్స్ మీడియా ప్రతినిధుల పై విరుచుకుపడ్డారు. అక్కడ ఉన్న రెవెన్యూ సిబ్బందిని కూడా మీరెవరు మా బంకు పరిశీలించడానికి అం టూ సిఎస్డిటిపై కూడా వాదనకు దిగారు. మేము అన్ని నిబంధనలు పాటిస్తున్నామని ప్రతినెల అందరూ అధికారులను కలుస్తామని మీరెవరు మా బంకు వద్ద వీడియోలు ఫోటోలు తీయడం అంటూ నిలదీయడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని నిలువరించారు. ఈ విషయంపై సివిల్ సప్లై డిటి మురళీకృష్ణ వచ్చి బంకులో జరిగిన విషయాలలో ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. ఫైర్ స్టేషన్ సిబ్బంది సంఘ టనా స్థలానికి వచ్చి బంకు దగ్గర జరిగిన సంఘటన లను నమోదు చేసుకున్నారు. ఒకానొక సందర్భంలో వాహనదారులకు, బంకు యజమానికి వాదోపవా దాలు జరగడంతో పోలీసు సిబ్బంది వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. ఏది ఏమైనప్పటికీ ఆ పెట్రోల్ బంకుల్లో నిబంధనలు పాటించటం లేదని, కల్తీ విక్రయాలు జరుగుతున్నాయని ఎప్పటి నుండో ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ పెట్రోల్ బంకు లలో అక్రమాలు పై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి ఇటు వినియోగదారులకు నాణ్యమైన ఇంధ నాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టాలని సర్వత్రా కోరుతున్నారు.